# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356



జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083



బుధవారం 25-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 201 | WWW.MEKARTHI DINAPATRIKA.COM


# ఆందోళనకరంగా

## పశ్చిమాసియా పరిస్థితి

### యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి



పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. పేజి 2లో ▶



## హర్మ్యూజ్‌ని దాటి భారత్ దిశగా రెండు ఎల్పీజీ నౌకలు

● తాజాగా రెండు ఎల్పీజీ నౌకలు హర్మ్యూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయి. 2లో..

## దిల్లీ పేలుడు కేసు.. జమ్మూకశ్మీర్‌లో ఎన్ఐఏ సోదాలు



శ్రీనగర్: దిల్లీ పేలుడు కేసు దర్యాప్తులో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ జమ్మూకశ్మీర్‌లో సోదాలు నిర్వహిస్తోంది. సోమవారం తెల్లవారుజామునుంచి తనిఖీలు చేపట్టింది. హంద్వారాలోని ఓ వ్యాపారి నివాసంలో ఎన్ఐఏ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ కేసులో అరెస్టైన వైద్యులకు.. ఆయుధాలు సరఫరా చేసిన వ్యక్తులతో అతడికి సంబంధం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇప్పటికే పలు కీలక పత్రాలతో పాటు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

# యుద్ధ విస్తరణే ఇరాన్ ప్రధానాస్త్రం!

ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన ఈ మార్గాన్ని మూసివేయడం ద్వారా ఇరాన్ గ్లోబల్ ఎకానమీని చిక్కుల్లో పడేసింది.



- రస్ లఫాన్ విధ్వంసం: ఖతార్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద సహజవాయు ప్లాంట్‌పై దాడి జరగడం వల్ల ఏటా 2వేల కోట్ల డాలర్ల నష్టం వాటిల్లుతోంది. ఇది కోలుకోవడానికి ఐదేళ్లు పడుతుందని అంచనా.
- చమురు ధరల పెరుగుదల: బహ్రెయిన్ నుండి అబుధాబీ వరకు ఉన్న చమురు డిపోలపై ఇరాన్ డ్రోన్లతో దాడులు చేస్తోంది. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాకు విఘాతం కలిగింది.

ప్రత్యర్థిని కవ్విస్తూ యుద్ధం అంచుల వరకూ తీసుకెళ్లడం అమెరికా-సోవియట్ యూనియన్ ప్రచ్ఛన్న యుద్ధంలో కీలకం. శత్రువును నిత్యం భయం గుప్పిట్లో ఉంచడమే ఇక్కడ ప్రధాన వ్యూహం. తాజా గల్ఫ్ పోరులో ఇరాన్ ఇదే ఎత్తుగడను అనుసరిస్తున్నట్లు స్పష్టమవుతోంది. పేజి 2లో ▶



## బియ్యం రవాణాలో కుంభకోణం:

హైదరాబాద్: బియ్యం రవాణాపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసత్యాలు చెప్పారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీబీఐ, ఈడీ కేసులున్న ప్రేమ్‌చంద్ గార్గ్‌ను సలహాదారుగా పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆయన ఇప్పుడు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం చెప్పాలని హరీశ్ ప్రశ్నించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. పేజి 2లో

## విద్యుత్‌శాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణం



2లో

### రెడు కుటుంబాలకు కోటి చొప్పున చెక్కులు అందచేత

విద్యుత్ శాఖలో పనిచేస్తూ విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు రూ.1 కోటి చొప్పున ప్రమాద బీమా చెక్కులు అందజేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అందేశారు. మృతిచెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుంచి పది లక్షలకు పెంచాం.



## వంటగ్యాస్ కొరతపై

### ఆందోళన వద్దు: మంత్రి పార్థసారథి

- వంటగ్యాస్ సరఫరాపై ప్రజలు ఆందోళన చెందొద్దు
- ఇండక్షన్ స్టవ్స్, పైప్ గ్యాస్ వాడకంపై అవగాహన
- 31లోగా పంట నష్టం అంచనాల నివేదికలు ఇవ్వాలి
- మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధరపై చర్యలు
- వాట్సాప్ గవర్నెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**అమరావతి, మార్చి 23 :**
మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం వల్ల గ్యాస్ లభ్యతలో ఇబ్బందులు ఉన్నా, రాష్ట్రంలో సరఫరాపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గ్యాస్ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆర్టీజీఎస్ సమీక్ష అనంతరం ఏపీ సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పేజి 2లో ▶

## సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

- పెండింగ్ బిల్లులు కూడా త్వరలోనే చెల్లిస్తాం
- బిఆర్ఎస్ వదిలిన మూడు డిఎలు కూడా చెల్లిస్తాం
- బకాయిలు చెల్లించలేక పదవీ విరమణ పెంచారు
- ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2లో

## సన్న బియ్యానికి బోనస్.. కట్టుబడి ఉన్నాం



హైదరాబాద్: సన్న బియ్యానికి బోనస్ ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బియ్యం కుంభకోణం జరిగిందని విమర్శించారు. గత ప్రభుత్వ పాలనలోని అన్ని అక్రమాలపై దర్యాప్తు చేయాల్సి ఉంటుందని చెప్పారు. శాసనసభలో మంత్రి మాట్లాడారు.
“మాది రైతుపక్షపాత ప్రభుత్వం. రైతుల నుంచి రికార్డు స్థాయిలో బియ్యం సేకరించాం. 72 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసి నగదు చెల్లించాం. ఇంకా మిగిలిన బియ్యం కూడా కొనుగోలు చేస్తాం. ఈ రబీలో కూడా ప్రతి గింజనూ కొంటాం. ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ. 86 లక్షల టన్నుల నిల్వ ఉంది.. పంపించేందుకు చర్యలు చేపడుతున్నాం. బియ్యాన్ని మంచి ధరకే విక్రయించాం. ఛత్తీస్‌గఢ్, ఏపీ బియ్యం కంటే మన సోనా మసూరి, బాస్మతి బియ్యానికి డిమాండ్ ఉంది. పేజి 2లో ▶

## జగన్ పై షర్మిల రెడ్డి నిప్పులు

- ఆస్తుల కోసం రాజకీయం చేయట్లేదు
- వివేకా హత్యపై సమాధానం చెప్పే దమ్ములేదా
- విజయమ్మ లేఖ అక్షరాల నిజం
- అబద్ధపు ప్రచారాలతో తప్పుదోవ పట్టించలేరు
- వైఎస్ఆర్ ఆశయాల కోసమే నా పోరాటం



**విజయవాడ, మార్చి 23 :**
తాను వివేకా హత్య గురించి మాట్లాడితే వైసీపీ ఆస్తుల గురించి మాట్లాడుతోందని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి విమర్శించారు. తనకు ఆస్తులు అజెండా కాదని, వాటి కోసం రాజకీయం చేయడం లేదని స్పష్టం చేశారు. విశాఖలో తాను మాట్లాడింది హత్య గురించి అయితే, వైసీపీ మాత్రం ఆస్తుల అంశాన్ని తెరపైకి తెచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.

## పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్: నారా లోకేశ్



- ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు లక్ష మందికి ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.
- తన పాదయాత్రలో యువత సంక్షేమ పథకాల కంటే ఉద్యోగ అవకాశాలనే ఎక్కువగా కోరుకున్నారని ఆయన గుర్తు చేశారు.

అనకాపల్లి: పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా మారిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు అనకాపల్లిని ప్రపంచపటంలో నిలుపుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.“ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చంద్రబాబు సంపాదించారు. ఈ ప్రాజెక్టుకు వేగంగా అనుమతులు ఇచ్చిన కుమారస్వామికి ధన్యవాదాలు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని 2019లో ఆదిత్య మిత్తల్‌ను కోరాను. 2024లో ప్రజలు మాకు ఘన విజయం అందించారు. మేం అధికారంలోకి రాగానే స్టీల్‌ప్లాంట్ కోసం మళ్లీ ప్రయత్నాలు మొదలుపెట్టాం. కేవలం జూమ్ కాల్ ద్వారానే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్‌ప్లాంట్ తీసుకురాగలిగాం. నా పాదయాత్రలో కొంతమందిని కలిశాను. వారు సంక్షేమం కోరలేదు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఆర్సెలార్ ప్రాజెక్టు ఉత్తరాంధ్ర స్థితిగతులను మారుస్తుంది” అని మంత్రి లోకేశ్ తెలిపారు.

# సంపాదకీయం

## మహామానవ విషాదానికి కవిత్వ సాక్ష్యం

'Man is condemned to be free' అని కదా అంటాడు సార్త్ర్. మనిషి స్వేచ్ఛ నుండి తప్పించుకోలేడు. స్వేచ్ఛ కోసం జరిగే పెనుగులాటలో స్వేచ్ఛా పిపాస గల బుద్ధిజీవులే ఈ ప్రపంచాన్ని తమ భుజస్కంధాలపై మోస్తారు. ఈ ప్రపంచం నిత్య ఉనికిలో ఉన్నదంటే అది సృజనాత్మకత, స్వేచ్ఛకై పరితపించే కొంతమంది మనుషుల వల్లనే. మానవ జీవితాన్ని అణచివేసే అనేక మూస సాంప్రదాయ, మూస నియమాల సంకెళ్లను బద్దలుకొడుతూపోవడమే సృజనశీలుడైన, స్వేచ్ఛా పిపాసుడైన మనిషి చేసే నిత్య పరిశ్రమ. అలాంటి మానవ శుద్ధి కర్మాగార కార్మికుడిగా నందిని సిధారెడ్డి గారు ప్రవేశం చేసి చాలా కాలమే అవుతున్నది. దానికోసం ఆయన ఎన్నుకున్న పనిముట్టు కవిత్వం.

కవి అయినా, రచయిత అయినా, ఉద్యమకారుడైనా, బుద్ధిజీవులైనా ఎప్పటికప్పుడు అసత్య ప్రపంచాల పెచ్చులను పెకిలించందే వాస్తవ ప్రపంచం ఆవిష్కరణ కాదు. ఉద్యమకారుడు కవి అయితే, కవి ఉద్యమకారుడు అయితే ఈ ప్రక్రియ మరింత మెరుగ్గా సమాజం ముందు స్పష్టం అవుతుంది. ఉద్యమ కార్యకర్త అయిన కవి మానవ భావోద్వేగాల్లోకి, సమాజ మూలాల్లోకి మరింత లోతుగా వెళ్ళగలరు. ఎందుకంటే సమాజ పరిశీలన కోసం కవి, కార్యకర్త కలిసి చేసే అన్వేషణ సంపూర్ణ సత్యాన్వేషణగా ఉంటుంది. కవిత్వం ప్రపంచంలో మరింత లోతుగా వెళ్లడానికి, మానవ భావోద్వేగాలను అర్థం చేసుకోవడానికి క్షేత్రస్థాయి కార్యకర్త పాత్ర దోహదపడుతుంది. నందిని సిధారెడ్డి లోని కవి, కార్యకర్త కలగలిసి ఆయన కవిత్వాన్ని మానవ వికాస సాధనంగా బహిర్గతం చేశాయి. 'భూమి స్వప్నం'తో సిధారెడ్డి మొదలుపెట్టిన ఈ మానవ సమాజ సంస్కరణ పని 'అనిమేష' వరకు కొనసాగుతూనే ఉన్నది. 'సంభాషణ' (1991)లో చౌరస్తాలో సిగ్నల్ పడ్డప్పుడు కార్ల అద్దాలు తుడిచే పిల్లలను, కార్ఖానాల్లో మగ్గిపోతున్న బాల కార్మికుల జీవితాలను ఎంత లోతుగా చూడగలిగాడో, 'అనిమేష' (2020)లో కరోనా వైరస్ దాడికి చెల్లాచెదురైన మనుషుల జీవితాలను అంతే లోతుగా ప్రేమగా చూడగలిగాడు. సిధారెడ్డి ఉద్యమకారుడిగా ఎంత ముక్కుసూటిగా శాస్త్రీయంగా ఉంటారో కవిగా అంత నిశ్చితాభిప్రాయాలతో ఉంటారు. పదాలను కొద్దిగా కాల్పనికతలోకి ముంచి తీస్తారు. సామాజిక జీవిత సత్యాలను వెల్లడించడానికి సిద్ధపడ్డ కవుల కవిత్వం ఎప్పుడు వాస్తవిక, కాల్పనికతల మేళవింపు తోనే ఉంటుంది. అతిమార్మికతలకు సిధారెడ్డి అత్యంత దూరం. చెప్పేది ఏదైనా సూటిగా గుండెకు తాకుతున్నట్టు చెప్పాలనేది ఆయన సిద్ధాంతం. కవిత్వాన్ని లోతైన మార్మికతల నుండి వాస్తవిక, సంపూర్ణ, ఖచ్చిత, ప్రతిఫల సాధనంగా మలచి, సరళం, స్పష్టం, సామాన్యం చేసేందుకు గొప్ప గొప్పవారు చాలా కృషి చేశారు. చెహోవ్ మాక్సిం గోర్కీకి అస్పష్టతల నుండి దూరం కమ్మని పదేపదే చెబుతుండేవాడు. సిధారెడ్డి కూడా తన దగ్గరివారికి ఇలాంటి సలహాలే ఇస్తూ ఉంటారు. సిధారెడ్డి లాగా చెప్పడం ఒక కళ, వారికే సాధ్యమైన కళ: "పిట్ట ముట్టలేదు/ రావడానికైనా/ ముట్టడానికైనా/ పిట్టలుంటే కదా". ప్రకృతిని పక్షులను కోల్పోయి ఒంటరిగా మిగులుతున్న మనిషి దీనస్థితిని ఇంతకంటే బాగా చెప్పగల కవిత్వ సాధనం ఇంకేమైనా ఉన్నదా?ఒక కళాత్మకత నిర్ధారణను సందేశంగాను, ఉపదేశంగానూ చెప్పడం, సందేశాన్ని కళానిర్మాణంతో కూర్చి, సహజ విషయంగా వెల్లడించడం ఆయనకు మాత్రమే తెలిసిన విద్య. మనిషి, సమాజమే ఆయన కవిత్వం ముడి సరుకులు. మనిషి లేని, సమాజం లేని, మానవత్వం లేని ఊహాతీత పదాల జోలికి ఆయన వెళ్ళలేదు. పెన్నా శివరామకృష్ణ గారు చెప్పినట్టు నాడైనా నేడైనా సామాజిక, రాజకీయ అంశాలకు దూరమైన కవితలను ఆయన రాయలేదు.కరోనా వైరస్ ఒక ప్రపంచ కుదుపు. ఆ కుదుపులో సోలిపోయిన జీవితాలను సిధారెడ్డి లోపలి కవి పట్టుకున్నాడు. "కాళ్ళ కింద నదులే/ కళ్ళ కింద నదులే/ మనిషిని చుట్టుముట్టి ఉక్కిరి బిక్కిరి చేసే" నదులను కవి చూడగలిగాడు. ఆ ఉపద్రవపు తీరొక్క మానవ అంతర్ మదనాలను ఆయన కవిత్వం చేశారు. నూటా పన్నెండు పేజీల 'అనిమేష' నిండా ఉన్నది మనిషి వేదనే. ముంగిలికొచ్చిన వింత విపత్తు ఎంతటి ప్రమాదమో తెలియని గడ్డుస్థితిని ఆయన కవిత్వం చేశారు. కాలం క్యాలెండర్‌కు అడ్డం తిరిగి, విషకోర కాటుకు మానవత్వం కాలిన వాసనను కవిత్వంతో చిత్రీకరించారు.మనిషి చావు బతుకుల అలాంటి దైన్యస్థితిలోనూ పెట్టుబడిదారీ విధానం నిసిగ్గుగా తన వికృత రూపాన్ని ప్రదర్శించింది. శవాల మీద లాభాలను కొల్లగొట్టుకునేందుకు పెట్టుబడి రాబందులు అన్ని రకాలుగా అస్త్రశస్త్రాలను సంధించాయి. ఈ నాటకీయ పరిణామాలు సిధారెడ్డి దృష్టిని దాటిపోలేదు. విజ్ఞుడైన, ప్రజాపక్షపాతి అయిన ఏ కవి దృష్టినీ అవి దాటిపోలేవు. కరోనా శరీరంలో బతుకుతుంది.. సార్వభౌమత్వం పెట్టుబడిలో బతుకుతుంది-- అనే నిజాన్ని గ్రహించినవాడు కాబట్టి ముల్లుని ఆర్థికముల్లే అని తేల్చేశాడు. వ్యాపారం భుజం మీద చేయి వేసి కొత్త రూపం ఎత్తనున్న రాజకీయ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాడు. ఎవరికి అర్థం కాని ఈ ఆటలో "ప్రపంచం ప్రయోగశాల/ జీవితం చిక్కులవల" అనే విషయాన్ని విశదీకరించాడు.'అనిమేష' సంపుటి మొత్తం కేవలం కరోనా కవితలే అనుకుంటే పొరపాటే. వ్యాధిగ్రస్త సంక్షోభ సమయంలో మనుషుల మానసిక సంఘర్షణ, వైరస్ పేరుతో దోపిడికి తెగబడ్డ మార్కెట్ పెట్టుబడి శక్తుల యుక్తులు, ఈ విపత్తు ధాటికి చిగురుటాకుల వణికిన సమాజంలోని అట్టడుగు వర్గాలు... ఒకటేమిటి సమస్త మానవాళి భావోద్వేగాలకు, కాదు సమస్త విషయాల సమగ్ర చర్చకు ఇందులో అక్షర రూపం ఇచ్చారు. "స్నేహం చూపడానికి లేదు/ ప్రేమ ప్రకటించడానికి లేదు/ మంటల్లోంచి లేచే మూకుమ్మడి కమురువాసన/ జాలి జాలిగా గాలిలో కలిసిపోతుంది/ గాలికి మొక్కాలె.. గాలి వైరస్‌ను త్యజించింది". పొగిలి వచ్చే దుఃఖాలను నాలుగు గోడల మధ్య అణచివేసుకున్న పరిస్థితులను 'అనిమేష' ద్వారా మనకు గుర్తు చేస్తున్నారు సిధారెడ్డి.

భయం, ఒంటరితనం, భవిష్యత్తు పట్ల అనిశ్చితి ఆ కాలంలో మానవ జీవితాలను కుదిపేసింది. సిధారెడ్డి కవిగా ఆ కాలాన్ని రికార్డు చేశారు. కోవిడ్ కాలంలో ప్రపంచవ్యాప్తంగా చాలా సంకలనాలు వచ్చాయి. ్రాశీవ్‌తీఝఅఎషీజఱ.ఎశీఎ లాంటి వెబ్‌సైట్లు ప్రపంచవ్యాప్తంగా కోవిడ్ కవిత్వానికి వేదికగా నిలిచాయి. 'ది

## జగన్ పై షర్మిల రెడ్డి నిప్పులు

మొదటిపేజీ తరువాయి

వివేకా హత్యను అవినాష్ రెడ్డి తప్పుదారి పట్టించారని, గుండెపోటు కట్టుకథ ఆయన సృష్టేనని ఆరోపించారు. దీనిపై సమాధానం చెప్పలేక జగన్, భారతి తనపై అపనిందలు వేస్తున్నారని తెలిపారు.

**కట్టుకథలు నమ్మం**

విజయమ్మ రాసిన లేఖపై సమాధానం చెప్పే దమ్ము లేక జగన్ ఇతర నాయకులతో మాట్లాడిస్తున్నారని షర్మిల రెడ్డి ఎద్దేవా చేశారు. ఆ లేఖ నిజం కాకపోతే విజయమ్మే స్వయంగా ఖండించేవారని, కానీ ఆమె అలా చేయలేదంటే అది నిజమేనని పేర్కొన్నారు. వైఎస్ఆర్ భార్యగా ఆమె తన ఆవేదనను లేఖ ద్వారా వ్యక్తం చేశారని, ఆస్తుల్లో సగభాగం ఉండాలని, నలుగురు మనుమలకు సమానంగా పంపిణీ జరగాలని వైఎస్ఆర్ ఆదేశించినట్లు వివరించారని తెలిపారు. ఆస్తుల కోసం తాను కోర్టుకు వెళ్లలేదని, స్వార్థ రాజకీయాల కోసం ఎవరితోనూ చేతులు కలపలేదని స్పష్టం చేశారు.

**విశ్వసనీయత కోల్పోయిన జగన్**

జగన్ తన విశ్వసనీయతను పూర్తిగా కోల్పోయారని షర్మిల రెడ్డి విమర్శించారు. సాక్షి పత్రికలో వైఎస్ఆర్ ఫోటో పెట్టుకుని సత్యమేవ జయతే అంటూ అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. విజయమ్మ లేఖపై జగన్ కు దమ్ముంటే నేరుగా స్పందించాలని డిమాండ్ చేశారు. తాను వైఎస్ఆర్ ఆశయాల కోసం నడుస్తున్న వ్యక్తిని అని, అధికారం కోసం ఎవరి కాళ్లు పట్టుకోవాల్సిన అవసరం తనకు లేదని తెలిపారు. అబద్ధాన్ని వందసార్లు చెప్పినా అది నిజం కాదని, ప్రజలకు అన్ని విషయాలు తెలుస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

మొదటిపేజీ తరువాయి

24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷-లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతలతో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# యుద్ధ విస్తరణే ఇరాన్ ప్రధానాస్త్రం!

మొదటిపేజీ తరువాయి

అవసరమైతే యుద్ధాన్ని ఎంత దూరమైనా తీసుకెళ్తానన్న సంకేతాలు ఇవ్వడం ద్వారా ప్రత్యర్థి పక్షాన్ని ఒకింత భయం గుప్పిట్లో టెహ్రాన్ ఉంచుతోంది. తాజా యుద్ధంలో ఇదే ఆ దేశ ప్రధానాస్త్రంగా ఉంది.

**తరచి చూస్తే..**

తాజా యుద్ధంలో మొదటి ఆరు రోజుల్లోనే అమెరికాకు 1,270 కోట్ల డాలర్లు ఖర్చయ్యాయి. ఈ నేపథ్యంలో 20 వేల కోట్ల డాలర్లు ఇవ్వాలని అమెరికా రక్షణ శాఖ.. కాంగ్రెస్‌ను అడుగుతోంది. ముడిచమురు ధరకు అమాంతంగా రెక్కలు వచ్చాయి. ఇరాన్ దాడుల్లో.. ప్రపంచంలోనే అతిపెద్ద సహజవాయు కర్మాగారం రస్ లఫాన్ దెబ్బతింది. ఖతార్‌కు మకుటాయమానమైన ఈ ప్లాంట్ పూర్తిస్థాయిలో తెరుచుకోవడానికి కనీసం ఐదేళ్లు పడుతుంది. దీనివల్ల ఏటా 2వేల కోట్ల డాలర్ల నష్టాన్ని ఆ దేశం మూటగట్టుకోవాల్సి వస్తోంది. మొత్తమ్మీద బహ్రెయిన్ నుంచి అబుధాబీ వరకూ చమురు డిపోలన్నీ చౌకైన ఇరాన్ డ్రోన్ల దాడికి గురవుతున్నాయి. హర్మూజ్ జలసంధి దిగ్బంధంతో చాలా దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. అంతం ఎప్పుడో తెలియని రీతిలోకి ఈ పోరు జారిపోయింది. ఇది ఏరోజు ఏ మలుపు తీసుకుంటుందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది.

**ముందే చెప్పినా..**

తమపై దాడి చేస్తే గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా స్థావరాలపై విరుచుకుపడతామని ఇరాన్ మొదటి నుంచీ హెచ్చరిస్తూనే ఉంది. ఈసారి అమెరికా యుద్ధం మొదలుపెడితే అది ప్రాంతీయ ఘర్షణగా మారుతుందని ఇటీవల మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ గత నెలలో స్పష్టంచేశారు. అయినా ప్రస్తుత ఇరాన్ ప్రతిదాడులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను విస్మయంలో ముంచెత్తుతున్నాయి. టెహ్రాన్ ప్రతిఘటన సామర్థ్యాన్ని అగ్రరాజ్యం సీరియస్‌గా తీసుకోలేదని దీన్నిబట్టి తేటతెల్లమవుతోంది. తమ ఇంధన మౌలిక వసతులపై దాడి చేస్తే యుద్ధంలో కొత్త దశ మొదలవుతుందని ఇటీవల దాడుల్లో చనిపోయిన ఇరాన్ భద్రతా విభాగం అధిపతి అలీ లారిజానీ హెచ్చరించారు. అయినా ఇరాన్‌లోని సౌత్ పార్స్ గ్యాస్ క్షేత్రంపై ఇజ్రాయెల్ దాడి చేసింది. దీనికి ప్రతికారంగా రస్ లఫాన్‌పై టెహ్రాన్ దాడి చేసింది. తమ వద్ద ఇంకా 'ఆప్షన్లు' ఉన్నాయని, సరైన సమయంలో వాటిని బయటకు తీస్తామని ఇరాన్ ఉన్నతాధికారి ఒకరు ఇటీవల హెచ్చరించారు. గల్ఫ్ ప్రాంతంలోని నిర్లవణీకరణ కేంద్రాల (డీశాలినేషన్ ప్లాంట్లు)పై దాడి వ్యూహం కూడా ఇందులో ఉండొచ్చని భావిస్తున్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే గల్ఫ్ ప్రాంతంలో చాలాచోట్ల ఈ కర్మాగారాలే ప్రధాన తాగునీటి వనరులు. ఇవి ధ్వంసమైతే పెను సంక్షోభం తప్పదు.

# హర్మూజ్‌ని దాటి భారత్ దిశగా రెండు ఎల్పీజీ నౌకలు



మొదటిపేజీ తరువాయి

దేశంలో ఇంధన కొరత ఆందోళనల వేళ.. భారత్‌కు చెందిన కొన్ని నౌకలు నెమ్మదిగా హర్మూజ్ జలసంధిని దాటుతుండటం ఒకింత ఉపశమనం కలిగిస్తోంది. తాజాగా రెండు ఎల్పీజీ నౌకలు హర్మూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయి.

ఇరాన్‌లోని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+జ) అనుమతితో జగ్ వసంత్, పైన్ గ్యాస్ అనే రెండు ఎల్పీజీ నౌకలు సోమవారం ఉదయం హర్మూజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. త్వరలోనే ఈ నౌకలు దేశీయ పోర్టులకు చేరనున్నట్లు తెలిపాయి. దీంతో దేశీయంగా వంట గ్యాస్ లభ్యత మరికొంత పెరిగే అవకాశం ఉంది.

నౌక హర్మూజ్ దాటాలంటే రూ.18 కోట్లు ఛార్జి..!

ఉద్రిక్తతల కారణంగా భారత్‌కు చెందిన నౌకలు రోజులతరబడి అక్కడే నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మన నౌకలు సురక్షితంగా హర్మూజ్ దాటేందుకు.. ఇరాన్ అధికారులతో కేంద్రం నిరంతరం సంప్రదింపులు జరిపింది. దీంతో కొన్ని రోజులుగా భారత నౌకలు ఒక్కొక్కటిగా దేశీయ పోర్టులకు చేరుకుంటున్నాయి. అయితే, ఇరాన్ సీనియర్ లీడర్ అలీ లారిజానీ మరణం, ఆ దేశ చమురుక్షేత్రాలపై అమెరికా దాడులు వంటి కారణాలతో నౌకల ప్రయాణానికి అనుమతులు ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది.

# వంటగ్యాస్ కొరతపై

## ఆందోళన వద్దు: మంత్రి పార్థసారథి

మొదటిపేజీ తరువాయి

ప్రత్యామ్నాయంగా ఇండక్షన్ స్టవ్ లు, పైప్ లైన్ గ్యాస్ కనెక్షన్లు పెంచాలని అధికారులను సీఎం ఆదేశించినట్లు తెలిపారు.

**పంట నష్టం అంచనాలు**

అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ఏఐ టూల్స్ ద్వారా ముందస్తు హెచ్చరికలు జారీ చేశామని మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల మిర్చి రైతులు తమ ఉత్పత్తులను కాపాడుకోగలిగారని వివరించారు. అకాల వర్షాల పంట నష్టం అంచనాలను ఈనెల 26 నాటికి పూర్తి చేసి, 27 నుండి 29 వరకు రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈనెల 31 నాటికి పూర్తిస్థాయి నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించినట్లు తెలిపారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు.

**మొక్కజొన్న రైతులకు మేలు**

మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పార్థసారథి తెలిపారు. దిగుబడి పెరగడం వల్ల ధర తగ్గిందని, కేంద్రం నుంచి నష్టపరిహారం రాబట్టేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించినట్లు పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి ప్రజల సమస్యలు పరిష్కరించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 1000 వరకు సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ఇళ్ల మంజూరుపై భరోసా**

రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల కోసం సుమారు 10 లక్షల దరఖాస్తులు అందాయని, వాటిలో 7 లక్షల వరకు అర్హమైనవిగా గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. పీఎంఏవై 2.0 పథకంలో భాగంగా ఇళ్లు లేని వారికి గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వ శాఖల పనితీరును అంచనా వేస్తున్నామని, ప్రజలకు మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.

# బియ్యం రవాణాలో కుంభకోణం:


మొదటిపేజీ తరువాయి



"బియ్యం ఎగుమతి కోసం టెండర్లు పిలిచారా నాఫెడ్‌కు అనుమతి ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో ప్రైవేట్ సంస్థకు ఎందుకిచ్చారో చెప్పాలి. కాకినాడ పోర్టులో 7,500 టన్నుల బియ్యం ఉన్నది నిజమా.. కాదా ఆ పోర్టులో గిడ్డంగి, నిర్వహణ ఛార్జీలు చెల్లిస్తున్నారా లేదా బియ్యం రవాణాలో కుంభకోణం జరిగింది. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగింది. ఈ అంశంపై హౌస్ కమిటీ వేసి నన్ను కూడా సభ్యుడిగా ఉంచాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# సకాలంలో ఉద్యోగులకు జీతాల చెల్లింపు

మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 15వ తేదీ తర్వాతే ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు చెల్లించేవారు.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తున్నాం అని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్ఎస్ నేతలు పెండింగ్ లో పెట్టి వెళ్లిన మూడు డి ఏ ల ను మా ప్రభుత్వం చెల్లించిందని అసెంబ్లీలో చెప్పారు.రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల భారం తప్పించుకునేందుకు గత ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడు సంవత్సరాలకు పెంచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయస్సును 58 సంవత్సరాల నుంచి 61 సంవత్సరాలకు పెంచింది. నాలుగవ తరగతి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు పెంచింది. ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంచడంతో 17వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాల భారం ప్రజా ప్రభుత్వం పైపడిందని అన్నారు. ఇప్పటికే ఉద్యోగుల మెడికల్ బిల్లులను మొత్తం క్లియర్ చేశాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి గత ప్రభుత్వం 40, 150 కోట్లు బకాయిలు పెట్టారు. ఈ విషయంపై సభలో శ్వేత పత్రం విడుదల చేసాం. ఆ బకాయిల్లో ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల మొత్తం 4,575 కోట్లు ఉన్నాయని వివరించారు.మా ప్రభుత్వం వచ్చాక ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేందుకు ప్రతినెల 700 కోట్లు క్రమం తప్పకుండా చెల్లిస్తున్నాం. రాబోయే రోజుల్లో బకాయిలు త్వరితగతిన క్లియర్ చేసేందుకు ప్రతినెలా చెల్లించి 700 కోట్లను 1000 కోట్లకు పెంచాలని విధానపరమైన నిర్ణయం తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందని భట్టి అన్నారు. తాము ప్రతి సమస్యనూ మానవీయ కోణంలోనే చూస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన మూడు డీఏ బకాయిలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు. అవన్నీ త్వరలోనే చెల్లిస్తామని చెప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. పదవీ విరమణ ప్రయోజనాలను గత ప్రభుత్వం చెల్లించలేదు. రిటైర్‌మెంట్ ప్రయోజనాలు చెల్లించలేకే పదవీ విరమణ వయసు పెంచారు. దీంతో మా ప్రభుత్వంపై అదనపు భారం పడింది. గత ప్రభుత్వం రూ.40,154 కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టింది. ఉద్యోగులకు కూడా రూ.4,571 కోట్లు బకాయిలు పెట్టింది. సాధ్యమైనంత త్వరగా ఉద్యోగులకు బకాయిలు చెల్లిస్తాం. మానవీయ కోణం ఉంది కాబట్టే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య కార్డులు ఇస్తున్నాం అని చెప్పారు.

# ఉపాధి హామీ పై దేశ వ్యాప్తంగా ఉద్యమం.

**- ఉపాధి హామీని రక్షించుకుందాం**
**- ఉపాధి హామీ కూలీల బిల్లులు ఇవ్వాలి**



మేకార్తి దినపత్రిక మార్చి 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

గత కొన్ని వారాల నుంచి గ్రామంలో కూలి పనులు చేస్తున్న బకాయి డబ్బులు రాక ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్,వ్యవసాయ కార్మిక సంఘం చేర్యాల మండల కార్యదర్శి గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీనివాస్ లు ఆందోళన వ్యక్తం చేశారు. చుంచనకోట గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన అనంతరం వారు కూలిలతోవారుమాట్లాడుతూ. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పతకం ను కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పేరు మార్చి విబిజిరామ్ జీ పేరుగా మార్చుతు కేంద్రం 90%రాష్టం10%.నిధులను భరించే నిబంధనలను మార్చి కొత్త చట్టం తేవడం ద్వారా కేంద్రం 60%రాష్ట్రశీ 40%నిధులను భరించలనే దానితో రాష్ట్రలల్లో ఆదాయం తగ్గుతున్న తరుణంలో ఇవిదంగా అదనంగా కేంద్రం బారాలు మోపడం సిగ్గు మాలిన చర్య గా ఉన్నదని దుయ్యాబాట్టరు.అలాగే గత కొన్నివారాల నుంచి పనులు చేస్తున్న కూలి డబ్బుల బకాయిలు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో కనీస వసతులు టెంట్లు మెడికల్ కిట్టు,మంచినీటిసౌకర్యం లేవని పని ప్రదేశాలలో తాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలనీ వారు డిమాండ్ చేశారు,రోజుకూలి307కాకుండా 800ఇవ్వాలని డిమాండ్ చేశారు, ప్రతి ఏడాదికి 200రోజుల పనిదినా లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉపాధిపనికిఏడాదికి 2లక్షల కోట్లు బడ్జెట్ కేటాయిచాలని కోరారు. పని ప్రదేశంలో రోజు కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకేట్లుఅందుబాటులో పెట్టాలని సూచించారు. అలాగే పనిముట్లు తట్ట పారా ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటే కూలీలను ఏకం చేసి ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఉపాధి హామీ కూలీలను కలిసిన వారిలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పండుగ యాదగిరి,బోడిగం నర్సిరెడ్డి, బూడిద నర్సింలు, కర్రే బాల్ రాజు, యెషబోయిన విజయ లక్ష్మీ, ఉపాధి హామీ కూలీలు పద్మ,మంజుల, సత్తెమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు

# భీమన్నను దర్శించుకున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ



మేకార్తి దినపత్రిక, మార్చ్ 24 వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు.ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

**- సర్పంచ్ కాశెట్టి పాండు పిలుపు**

మేకార్తి దినపత్రిక మార్చి 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని గుర్జకుంట సర్పంచ్ కాశెట్టి పాండు గ్రామ ప్రజలకు ప్రయానికులకు పిలుపునిచ్చారు

చేర్యాల మండలం గుర్జకుంట వాగు దగ్గర చౌరస్తాలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బీజ్జురి రవికుమార్ తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో సాంస్కృతిక సారధి కళాబృందం రోడ్డు భద్రత నియమాలపై గంజాయి నియంత్రణ పై సైబర్ నేరాలపై కళాకారులు ఆట పాటల ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ కాశెట్టి పాండు హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని యువత సోషల్ మీడియా పట్ల అప్రమత్తం ఉండాలని ఆన్ లైన్ గేమ్ లు బెట్టింగ్ లకు అలవాటు పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని చెడు అలవాట్లకు కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని మద్యం సేవించి వాహనం నడపరాదని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని,శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే పోలీస్ టోల్ ఫ్రీ నెంబర్ 100 కు ఫోన్ చేయాలని తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని గ్రామస్తుల అందరి సహకారంతో గ్రామ అభివృద్ధి చేస్తానని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి టీం లీడర్,పిల్లిట్ల శ్యామ్ సుందర్,సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం,సనువాల కనకయ్య,గెంటె హరిప్రసాద్,పన్నీరు శ్రీనివాస్,ఎల్ల సిద్దులు,తండ బిక్షపతి, రాచపల్లి శైలజ తదితరులు ప్రజలకు అవగాహన కల్పించారు.



# హైదరాబాద్‌లో ఇంధన కొరత లేదు ఆందోళన చెందవద్దు సీపీ సజ్జనార్




మేకార్తి దినపత్రిక, మార్చు 24 ప్రతినిధి

హైదరాబాద్ నగరంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ (గ్రా+) కొరత ఉందంటూ వస్తున్న వార్తలపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందించారు

నగరంలో ఇంధన నిల్వలు నిండుకున్నాయనేది కేవలం అపోహ మాత్రమేనని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు

నగరవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల దగ్గర సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా ఎక్కడా ఆగిపోలేదని సీపీ తెలిపారు. కొరత ఉందన్న ఆందోళనతో పెట్రోల్ బంక్‌ల వద్ద భారీగా క్యూ కట్టవద్దని, అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని ఆయన పౌరులకు విజ్ఞప్తి చేశారు హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగం ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోందని, రవాణా సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను వదంతులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు షేర్ చేయవద్దని సీపీ హెచ్చరించారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సూచించారు.నగరంలో సాధారణ పరిస్థితులు కొనసాగేందుకు ప్రజలందరూ సహకరించాలని సీపీ కోరారు. రద్దీ వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బంక్‌ల వద్ద బారులు తీరవద్దని సూచించారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన 19 మందికి రూ.1,93,000/- జరిమానా

**- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఇద్దరికీ కలిపి రూ.10,000/- జరిమానా**




మేకార్తి దినపత్రిక మార్చి 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, తన సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 19 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా తేదీ. 24-మార్చి-2026 రోజున సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 19 మంది వ్యక్తులకి రూ.1,93,000/- జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని ఇద్దరికీ కలిపి రూ. 10,000/- జరిమాన విధించినారు ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# మహిళా సమైక్య భవనానికి భూమి పూజ



**- సర్పంచ్ మల్లు గారి పద్మ...**

మేకార్తి దినపత్రిక మార్చి 24 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోమంగళవారం సమైక్య భవనంకుభూమి పూజ చేసినారు గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ మాజీ జెడ్పిటిసి మల్లుగారి నర్సాగౌడ్ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్ ఎగదండి స్వామి గ్యార దేవరాజ్ రెడ్డి మల్ల రాజనర్స్ నేతి కుంట వరలక్ష్మి అక్కపల్లి లత బాలయ్య పిట్ల శ్రీమతి ఎగదండి అర్జున్ ఈరవేణి నరేష్ మరియు సీసీలు వివోఏలు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ముగిసిన శిక్షణ

మేకార్తి దినపత్రిక మార్చి 24 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల గంభీరావుపేటలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఉన్నత చదువులు మరియు ఉద్యోగ కల్పన లక్ష్యంగా టాస్క్ మరియు కెరీర్ గైడెన్స్ ఆధ్వర్యంలో కన్వీనర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచం లో అన్నీ విషయాల పైన సమగ్ర అవగాహన ఉన్నప్పుడే ఉద్యోగాలు పొందడం ఈజీ అని తెలిపారు .. ప్రభుత్వ ఉద్యోగానికైనా ప్రైవేట్ ఉద్యోగానికైనా,పోటీ పరీక్షలను కైనా అప్టిట్యూడ్ రీజనింగ్ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకున్నట్లయితే మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి క్యాంపస్ ఇంటర్వ్యూలకు సెలెక్ట్ అయ్యే విధంగా చూస్తామని తెలిపారు.. టాస్క్ ఢ కెరీర్ గైడ్ అండ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జై శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఇది చాలా అమూల్యమైన సమయమని, పోటీ పరీక్షల ప్రాముఖ్యతను కూడా వివరించారు..ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా మ్యాజిక్ బస్సు నాంది ఫౌండేషన్ నుండి పి. సాగర్ బాబు విద్యార్థులకు అనేక అంశాల పైన వివరణ ఇచ్చారు. హాజరైన దాదాపు 50 మంది విద్యార్థులకు మ్యాజిక్ బస్ నాంది ఫౌండేషన్ వారి సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ మరి అధ్యాపక బృందం చే విద్యార్థులకు ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్, డాక్టర్ వై ఆంజనేయులు, పాక ధర్మపురి వీ వాణి, డాక్టర్ ఆదివిష్ణు డాక్టర్ కె వి బిక్షమయ్య, మనోహర్, సుచరణ్,శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్ తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నాయకులను పరామర్శించిన. చెరుకు శ్రీనివాస్ రెడ్డి .

మేకార్తి దినపత్రిక మార్చి 24 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.





సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనిల్ సోదరుడు స్వామి వ్యవసాయ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకుని వారిని పరామర్శించడం జరిగింది.తెలంగాణ కేసరి రిపోర్టర్ నందుకు సర్జరీ అయిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . వారితో పాటు ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి ,గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ గౌడ్,ఆత్మ కమిటీ డైరెక్టర్లు సంతోష్, ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందా సత్తయ్య,వార్డ్ సభ్యులు భాను, సీనియర్ నాయకులు వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు

# టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యులు కావాలి

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బోయినపల్లి మండలం కొదురుపాక పీహెచ్ సీలో ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం
- పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ
- ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత

మేకార్తి దినపత్రిక మార్చి -24 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని బోయినపల్లి మండలం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ)లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 15 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు పంపిణీ చేశారు. అలాగే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించిన 20 గ్రామాల కార్యదర్శులు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి, శాలువాతో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా జిల్లాలోని 42 గ్రామాల్లో మొత్తం 100 రోజుల్లో చేయనున్న వ్యాధి నిర్ధారణ పరీక్షల ప్రోగ్రామ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో సేవలు అందిస్తున్నామని వివరించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలో టీబీ నిర్ధారణ ఆరోగ్య పరీక్షలు మొబైల్ వాహనం, ఎక్స్ రే యంత్రం ద్వారా ప్రణాళిక ప్రకారం చేస్తారని, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా, ఇతర ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించాలని సూచించారు. టీబీ బాధితులకు ప్రతి నెలా రూ. వెయ్యి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 360 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్ర బాబు, వైద్యులు శంకర్, సత్యనారాయణ, ఆనంద్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రేణు ప్రియాంక, రాజు కుమార్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ కే మంజుల, ఎంపీఓ శ్రీధర్, టీబీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలి.

- సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ డిమాండ్

మేకార్తి దినపత్రిక, మార్చి 24 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలని డిమాండ్ తో ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సహారా బాధితులతో కలిసి సిరిసిల్ల ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆర్డిఓ గారి ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో అవసరాలకు ఉపయోగపడతాయని , అధిక వడ్డీ వస్తుందని కోట్లాదిమంది ప్రజలు డబ్బులు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగిందపోయారన్నారు 2023 నవంబర్ నెలలో సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మరణించిన తర్వాత కంపెనీ మూతపడటంతో డబ్బులు డిపాజిట్ చేసిన గడువు ముగిసిన తర్వాత కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29వ తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆట్టి కంపెనీ యొక్క ఆస్తులను జప్తు చేసి ఒక సంస్థ ద్వారా డబ్బులు జమ చేసిన వారందరికీ ఒక సంవత్సరం లోపు చెల్లించాలని ఆదేశించడం జరిగిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధితులు డిపాజిట్ డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు , షరతులు పెడుతూ 2023 మార్చి నెలలోపు పూర్తయిన అదే విధంగా 10 వేల నుండి 50 వేల లోపు ఉన్నటువంటి వారికి మాత్రమే డబ్బులు చెల్లిస్తూ మిగతా వారందరికీ అన్యాయం చేస్తుందని డబ్బులు డిపాజిట్ చేసిన వారందరూ సహారా ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోయారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ వెంటనే అందించాలని లేకుంటే రాబోయే రోజుల్లో సహారా బాధితులందరితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల , కోడం రమణ సిపిఎం నాయకులు ఆడెపు రజిత , సందుపట్ల పోచమల్లు , గోవర్ధన్ సహారా బాధితులు బొడ్డు వీరేశం , నందం , లక్ష్మీపతి , నరేష్ , సదానందం , కవిత , సుజాత , లక్ష్మి , లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాలలో ప్రజా పాలన.



మేకార్తి దినపత్రిక మార్చి 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్త్యాల గ్రామంలో 11 వ వార్డు ప్రాంతానికి సిమెంట్ రోడ్డు మంజూరు కావడం ఎంతో సంతోషకరం. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు, ప్రత్యేక ధన్యవాదాలు.జనగామ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో, ఈ పని సాధ్యమైంది. 11వ వార్డులో సిమెంట్ రోడ్డు మంజూరు, కాబడి పనులు ప్రారంభించబడినాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిల్లాపురం రజిత వరేష్ 11వ వార్డ్ సభ్యురాలు సొంటె స్రవంతి కిరణ్ 12వ వార్డ్ సభ్యుడు బండారు సతీష్ , చేర్యాల ఏఎంసి మార్కెట్ డైరెక్టర్ భైరగొనె భాను ప్రకాష్ , తదితరులు పాల్గొని పనులు చేపట్టడం జరిగింది.ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించడంలో, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం.

# మతాలకు అతీతంగా దళితులు ఐక్యం కావాలి!

- ప్రవీణ్ పగడాల మరణం పై సమగ్ర విచారణ జరగాలి!
- వలిగొండ విజయరాజు

మేకార్తి దినపత్రిక మార్చి 24 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



దళితులు మతాలకు అతీతంగా ఐక్య కావాల్సిన అవసరం ఉందని పీపుల్స్ యూనియన్ పర్ లిబర్టీ అండ్ జస్టిస్ అధ్యక్షుడు వలిగొండ విజయరాజు అన్నారు. ప్రవీణ్ పగడాల ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆలేరులో దళితులు, భారత రాజ్యాంగం అనే అంశంపై నిర్వహించిన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. దళిత క్రైస్తవులకు సమస్యగా ఉన్న రాష్ట్ర పతి ఉత్తర్వు రద్దు కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపు నిచ్చారు. ప్రవీణ్ పగడాల మరణం పై పౌర సమాజానికి అనుమానాలు ఉన్నాయి అని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి ప్రవీణ్ పగడాల మృతి పై మాట్లాడిన తీరు క్రైస్తవ సమాజ మనో భావాలను కించ పరిచే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం సెక్యులర్ స్ఫూర్తి కలిగింది అని దేశ పౌరులు సెక్యులరిజాన్ని గౌరవించాలని పిలుపు నిచ్చారు. పి. రవి కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పాస్టర్ పి.డేవిడ్, డి యస్ యం ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్యాంసుందర్, రాష్టకమిటి సభ్యులు జంగా శ్రీకాంత్, పి.జితేందర్, సీనియర్ జర్నలిస్టు అన్నమ్మ , స్థానిక పాస్టర్ల సంఘం అధ్యక్షుడు జీవరత్నం, దళిత సంఘం నాయకులు శ్రీను, జంగిటి నరేష్, పి. కిషన్, దయాకర్, నవజీవన్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో శ్రీరామనవమి కళ్యాణోత్సవానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- జిల్లా: ఎస్పీ.



మేకార్తి దినపత్రిక, మార్చ్ 24 వేములవాడ

వేములవాడ రాజన్న క్షేత్రంలో ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులకు సూచించారు మంగళవారం రోజున ఆలయ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో ఆలయ పరిసరాలు, శివర్చన ప్రదేశం,పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించి పలు సూచనలు చేసారు.ఈసారి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నా నేపథ్యంలో భక్తులకు సులభంగా, సౌకర్యవంతంగా దర్శనం కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని తెలిపారు.భక్తుల భద్రతా దృష్ట్యా రికేడ్లు,కళ్యాణోత్సవం అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు,పార్కింగ్ సదుపాయాలపై , సైన్ బోర్డ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ రద్దీని నియంత్రించే విధంగా ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు.భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆలయ ఈ ఈ రాజేష్, డి.ఈ రఘునందన్, రామ్ కిషన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

# రక్షణ చట్టం క్యాబినెట్ ఆమోదం - సంబరాలు చేసుకున్న న్యాయవాదులు



మేకార్తి దినపత్రిక మార్చి 24 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో న్యాయవాదుల రక్షణ చట్టంపై తెలంగాణ క్యాబినెట్ ఆమోదంపై సంబరాలు చేసుకున్న సిద్దిపేట న్యాయవాదులు. తెలంగాణ క్యాబినెట్ నిన్నటి రోజున న్యాయవాద రక్షణ బిల్లు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ఆమోదించిన సందర్భంగా సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు నూతనంగా బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన ఉన్నం అశోక్ గౌడ్ కృతజ్ఞతగా వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. తదనంతరం సిద్దిపేట బార అసోసియేషన్ హాల్లో న్యాయవాదుల మిత్రులందరికీ మిఠాయి పంపిణీ చేసి ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకుంటూ హర్షాభిరేఖలు వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా డీసీసీ లీగల్చల్ అధ్యక్షులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఈ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రతి న్యాయవాది సురక్షిత కోసం ఎన్నో రోజుల నుంచి ఎదురు చూస్తున్నట్టుగా తెలిపారు ఎన్నో రోజుల నిరీక్షణ ఫలితంగా ఈరోజు రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఇన్నాళ్ళ న్యాయవాదుల కల సహకారం చేసిందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా డీసీసీ డీజల్ చైర్మన్ మరియు పిపి జీవన్ రెడ్డి జనరల్ సెక్రటరీ బైరి ప్రవీణ్ కుమార్ కన్వీనర్ కార్తీక్ సీనియర్ న్యాయవాదులు సాయిబాబా, గౌస్, శ్రీకాంత్, శివకుమార్, పాష, స్వాతి, రామకృష్ణ, కనకయ్య, రియాజ్, ప్రకాష్, ప్రసాద్, బాబు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు

## ఉమామహేశ్వరం సమీపంలో కనిపించిన అరుదైన ఫాస్టన్ క్యాట్ స్నేక్

**పాములు కనిపిస్తే అటవీశాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచన**

మేకార్తి దినపత్రిక, మార్చి24



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల్ల అటవీ ప్రాంతంలోని శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం సమీపంలో అరుదైన ఫాస్టన్ క్యాట్ స్నేక్ కనిపించింది. స్నేక్ క్యాచర్ సుమన్ కీ సమాచారం అందించగా ఘటన స్వరానికి చేరుకొని దానిని సురక్షితంగా పట్టుకొని అటవీ అధికారుల సమక్షంలో సమీపంలోని అడవిలో విడిచిపెట్టారు. ఈ సందర్భంగా స్నేక్ క్యాచర్ సుమన్ మాట్లాడుతూ ఈ జాతి చాలా అరుదైనదని అదేవిధంగా తక్కువ విషయం కలిగిన పాము అని దీనివల్ల మనుషులకు పెద్దగా ప్రమాదం ఉండదని ఆయన తెలిపారు. పొలాల్లో కానీ గృహాల్లో కానీ మరెకడైనా కానీ పాములు కనిపిస్తే భయపడకుండా వాటిని చంపకుండా అటవీ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని అటవీశాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు మరియు ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల్ల టైగర్ రిజర్వులో పెరుగుతున్న పులుల సందడి

**– నల్లమల లో డ్రోన్ నిఘా... వేటగాళ్లకు చెక్**

మేకార్తి దినపత్రిక, మార్చి24





నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వులో పులుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. పిసిసిఎఫ్ సువర్ణ పర్యటనలో భాగంగా ఫర్హాబాద్ వ్యూ పాయింట్ వద్ద పులి దర్శనం ఇవ్వగా, మరొకటి గుండం వద్ద సేదతీరుతూ కనిపించింది. తాజా గణాంకాల ప్రకారం టైగర్ రిజర్వులో పులుల సంఖ్య 40 దాటినట్లు తెలుస్తుంది. మెరుగైన సంరక్షణ చర్యల వల్ల పులులకు ఈ అడవి సురక్షిత నిలయంగా మారింది. వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీశాఖ సరికొత్త టెక్నాలజీతో డ్రోన్ల ద్వారా ఆకాశం నుంచి నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. థర్మల్ కెమెరాల సాయంతో రాత్రివేళలో కూడా పులుల కదలికలు, అక్రమ వేటగాళ్లు, చెట్ల నరికివేతను క్షణాల్లో గుర్తించేలా వ్యవస్థను సిద్ధం చేశారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నప్పుడు ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంలో ఈ డ్రోన్లు కీలకంగా మారాయని అటవీశాఖ అధికారులు తెలిపారు.

## ఈ నెల 25 నుంచి 27 వరకు శ్రీరామనవమి వేడుకలు... జిల్లాస్థాయి భజన పోటీలు

**మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్న సీతారాముల కళ్యాణం**

మేకార్తి దినపత్రిక, మార్చి24



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయి. శ్రీ సీత రామాంజనేయ ఆలయ ధర్మకర్త ఎండపల్లి జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 25 నుంచి 27 వరకు మూడు రోజులపాటు గణపతి పూజ మరియు పల్లకి సేవ అదేవిధంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి భజన మరియు కోలాటం పోటీలు నిర్వహించి విజేతలకు 30 వేల రూపాయలు, 20 వేల రూపాయలు, వేల రూపాయలు నగదు బహుమతులు అందజేయనున్నారు. ఈ పోటీలను జిల్లా స్థాయి నుండి భజన బృందాలు మరియు మహిళలు కోలాటం బృందాలు పాల్గొని జయప్రదం చేయగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

మేకార్తి దినపత్రిక, మార్చి24



పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు గూడూరు మాధవ రెడ్డి కర్రి కమలాకర్ పాకాలపాటి సతీష్ పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బిజేఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్



మేకార్తి దినపత్రిక మార్చి 24 ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ 12 సంవత్సరాల్లో ఏం ఇచ్చిందో చెప్పాలి మేము చర్చ చేయడానికి సిద్ధంగా ఉన్నాం..బడ్జెట్ లో తెలంగాణ కు నిధులు కేటాయించలేదని శాసన సభ లో తీర్మానం చేసమనే మాట గుర్తు చేస్తున్న..మీరు ప్రధాన మంత్రి దగ్గరకు వెళ్లి తెలంగాణకు కావాల్సిన అంశాలను ఎప్పుడైనా అడిగారా..?మా తెలంగాణ కు ఇవి కావాలని శాసన సభ వేదికగా కోరండి..కేంద్రం నుండి రెడీ రాష్ట్రానికి కేంద్రీయ విద్యాలయాలు రాలేదు , నవోదయ విద్య సంస్థలు రాలేదు ..కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన అనేక ప్రత్యేకమైన నిధులు రాలేదు..పక్కన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుపోతుంటి మనకు రావాల్సిన నిధులు ఎందుకు అడగలేదుబిజెపి నేతలు మేము చదివినట్టు మంత్రాలు చదవగలరా..? బిజెపి లో ఉంటేనే హిందువులా..?బిజెపి నేతలు తెలంగాణ కు నిధులు తెచ్చి మాట్లాడాలి లేదా దుకాణానికి తాళం వేసుకోవాలి సమస్యలపై స్పీకర్ గారికి వచ్చి రిప్రజంటేషన్ ఇవ్వవచ్చు..కానీ నిన్న అసెంబ్లీ ముందు లొల్లి చేస్తున్నారు ఎంత మంది సభ్యులు ఉన్నారని చూడకుండా మాట్లాడడానికి అవకాశం ఇస్తుంటే నియంతృత్వం అని విమర్శిస్తున్నారు బిజెపి నేతలు తెలంగాణ ఏం తెస్తారో చెప్పిన తరువాత మాట్లాడాలి..

## కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ, కలెక్టర్.



మేకార్తి దినపత్రిక మార్చి 24 జగిత్యాల

జగిత్యాల జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు వద్ద ఏప్రిల్ 1 నుండి 3 వరకు నిర్వహించనున్న చిన్న హనుమాన్ జయంతి మహోత్సవాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్, కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

మూడు రోజుల పాటు భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా సమగ్ర భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల నిర్వహణను క్రమబద్ధీకరించాలని, దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ పరిసర ప్రాంతాలు, మాలవిరమణ ప్రాంతాలు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు, వాహనాల రాకపోకలు జరిగే మార్గాల్లో విస్తృతంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా సిబ్బందిని నియమించాలని, అత్యవసర సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ రోజు

**– అరటిపండ్లు వాటర్ బాటిల్స్ పంపిణీ**





మేకార్తి దినపత్రిక మార్చి 24 వేములవాడ

వేములవాడ : తిరుపతి ఆలయం ఆవరణంలో సాయిరూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అరటిపండ్లు వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతు వారి పేరు మీద అరటిపండ్లు వాటర్ బాటిల్స్ ఈ రోజు భక్తులకు పంపిణి చేయడం జరిగింది అలాగే ప్రతి దాతలకు పేరు పేరు నా ధన్యవాదములు ఈ రోజు మాకు సహకరించిన దాత భివండి వ్యాస్తువులైన అల్లే లావణ్య – రాజు గార్లు పెండ్లి రోజు సందర్బంగా మాకు ఈ కార్యక్రమం సహకరించారు ఈ కార్యక్రమం లో ఎద్దండి రాజు వేముల సతీష్ బాలానగర్ బాబీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుని కలిసి ధన్యవాదాలు తెలిపిన ఆడే గజేందర్

మేకార్తి దినపత్రిక, మార్చ్ ప్రతినిధి



బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నేడు హైదరాబాద్‌లో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. బోథ్ పట్టణ కేంద్రంలో ఫైర్ స్టేషన్ మంజూరు కోసం మంత్రి చేసిన కృషికి కృతజ్ఞతగా ఆడే గజేందర్ ఆయనను శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ, బోథ్ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు తీసుకుంటున్న చొరవ అభినందనీయమని అన్నారు. ఫైర్ స్టేషన్ ఏర్పాటు ద్వారా అత్యవసర సేవలు మరింత వేగంగా అందుబాటులోకి వచ్చి ప్రజలకు ఉపయోగపడుతాయని తెలిపారు ఆయన వెంట నాయకులు తుల అరుణ్,జెల్కే పాండురంగ్, భూమన్న తదితరులు ఉన్నారు

## కొండూరి రవీందర్ రావుకు ఘన సన్మానం

మేకార్తి దినపత్రిక మార్చి 24 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాబార్డ్ అనుబంధ సంస్థ అయిన ( బి ఆర్ ఐ డి) కు జాతీయ డైరెక్టర్ గా మూడోసారి ఎన్నికైనందుకు ఆయనకు ముస్తఫానగర్ బిఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఐలేని నర్సింగరావు ఉప సర్పంచ్ సివంది దేవేందర్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండ రమేష్ శెరిపెల్లి రాజేందర్ కుడుకల తిరుపతి వారు సన్మానించినారు

## గంభీరావుపేట మండల కేంద్రంలో కొండూరు రవీందర్రావుకు అభినందనల వెల్లువ బి ఐ ఆర్ డి మండలి సభ్యుడుగా కొనసాగింపుపై హర్షం

మేకార్తి దినపత్రిక మార్చి 24 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నాన్ కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావును సన్మానించి అభినందనలు తెలిపారు నాబార్డ్ అనుబంధ సంస్థ బ్యాంకింగ్ ఇనిస్ట్యూట్ రూరల్ డెవలప్మెంట్ లక్న పాలక మండలి సభ్యుడిగా రవీందర్ మరో రెండేళ్ల పాటు కొనసాగించ నందున మండల నేతలు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి సన్మానించి శుభకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రవీందర్రావు మాట్లాడుతూ సహకార సంఘంలో గత 21 ఏళ్ల పాటు సభ్యులకు అందించిన సేవ ఫలితంతో డైరెక్టర్ పదవిని మూడవసారి పొడిగించారన్నారు కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా పదవీకాలంలో మెరుగైన సేవలు అందిస్తూ నష్టాల్లో ఉన్న వాటిని లాభాల బాటలో నడిపించినందున నాబార్డ్ సంస్థ తనకు గుర్తింపును అందించినందు న్నారు పదవులు ఉన్నా లేకున్నా నాకు సహకరించిన రైతులు సభ్యులకు అండగా ఉంటానని కొండూరు రవీందర్ రావు అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ సెస్ డైరెక్టర్ నారాయణరావు నర్మల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు.. రాజేందర్.. ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు వెంకట యాదవ్ కమలాకర్ రెడ్డి గందేడపురాజు.. శ్రీమతి ప్రశాంత్ దేవరాజ్ స్వామి మల్లేశం రాజేందర్ రత్నాకర్ రాజేందర్ అర్జున్ ఖ్మ వహీద్. కుతుబుద్దీన్.. షఫీ. హైమద్.

## చందుర్తిలో ఆకట్టుకున్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి నాటకం

మేకార్తి దినపత్రిక, మార్చి24 చందుర్తి మండల రిపోర్టర్.



చందుర్తి మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఆలపించిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర నాటకం ఆకట్టుకుంది, ప్రతి సంవత్సరం సాధు సజ్జన భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ బ్రహ్మం గారి నాటకాన్ని ప్రదర్శించడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో చందుర్తి సర్పంచ్ పులి సత్తయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, షిరిడి మల్లేశం, దేవుడు మల్లేశం, మేడిశెట్టి రాజు సాధు సజ్జన భజన మండలి కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోయం వారి వివాహా నికి కి హాజరు అయ్యి నూతన వధువుని ఆశీర్వధించిన జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం

మేకార్తి దినపత్రిక, మార్చి24



అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లశీ గ్రామం లో సోయం "కృష్ణ - నాగరత్నం "దంపతుల కుమార్తే చి" జ్యోతి "వివాహం కి హాజరు అయ్యి నూతన వధువుని ఆశీర్వధిశీచి వివాహ శుభాకాంక్షలు తెలియాజేసిన బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం .ఈ కార్యక్రమం లో వైస్ సర్పంచ్ సోయం నాగేశ్వరరావు,సోయం ప్రసాద్,మిడియం గోపాల్‌రావు,కీసరి మల్లికార్జునరావు,సోయం వెంకన్నబాబు తధితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధితుల కుటుంబాలను పరామర్శించిన: తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య

మేకార్తి దినపత్రిక, మార్చి24



దుమ్ముగూడెం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన కల్లూరి బుచ్చమ్మ మరియు కల్లూరి వెంకటమ్మ ఇల్లులు నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో వారి కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య రామచంద్రపురం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అగ్నిప్రమాదంలో జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం బాధిత కుటుంబాలకు 10,000/- పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలకి అన్ని విధాలుగా అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, తెల్లం హరికృష్ణ, సర్పంచ్ తుర్రం రవి, సందీప్ రెడ్డి, బత్తుల రమేష్ భద్రాచలం నాయకులు వాసిరెడ్డి సాంబశివరావు, కొల్లాపూడి వరుణ్, తదితర నాయకులు, కార్యకర్తలు మరియు అధిక సంఖ్య లో గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సెట్ లో సత్తా చాటిన నల్లమల్ల యువకుడు

**- అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అర్హత పొందిన చెంచు యువకుడు**

మేకార్తి దినపత్రిక, మార్చి24



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం కాలనీకి చెందిన చెంచు యువకుడు ఉడుతనూరి ఉదయ్ కుమార్ తెలంగాణ సెట్ (టీజీ- సెట్) లో అర్హత సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినటువంటి ఈ పరీక్షలో ఆయన ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎం సాధించి అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అర్హత పొందారు. ప్రస్తుతం ఉదయ్ మన్ననూర్ గిరిజన గురుకుల పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. నల్లమల ప్రాంతవాసి అయిన ఉడుతనూరీ ఉదయ్ కుమార్ ను గిరిజన సంఘాలు, స్థానికులు అభినందిస్తున్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా అర్హత పొందినందుకు ఉదయ్ కుమార్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మాచారం కాలనీ మరియు మాచారం గ్రామానికి చెందిన చెంచు యువకులు ఉదయ్ కి అభినందనలు తెలిపారు.

# ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళా పుస్తెలతాడు అపహరణ

**- అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచన**

మేకార్తి దినపత్రిక, మార్చి24



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ పుస్తెలతాడు అపహరణ కు గురైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అచ్చంపేట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో రెండు రోజుల క్రితం చికిత్స పొందుతున్న ఓ మహిళా వద్ద రాత్రి సమయంలో గుర్తుతెలియని మహిళ వచ్చి నేను ఈ హాస్పిటల్ లో పనిచేసే ఆయాను అని చెప్పి మెడలో బంగారం ఉంచుకోవడం మంచిది కాదు, ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువ జరుగుతున్నాయి అని మాయ మాటలు చెప్పి సుమారు రెండు తులాల బంగారు పుస్తెలతాడును తీసుకొని అక్కడినుండి వెళ్ళిపోయింది. ఎంతవరకు ఆమె తిరిగి రాకపోవడంతో బాధితురాలు ఈ విషయం తన బంధువులతో చెప్పగా వారు ఆసుపత్రిలో ఆ మహిళ కోసం ఎక్కడ వెతికిన కనిపించలేదు. ఆసుపత్రి సిబ్బంది ని సంప్రదించగా ఆ మహిళ తమ వద్ద పనిచేయడం లేదని వైద్యులు స్పష్టం చేశారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి నిందితురాలిని గుర్తించేందుకు రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపడుతున్నామని పోలీసు వారు తెలిపారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ అధికారులు తెలిపారు.

# మహా నిరసన తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫెడరేషన్

మేకార్తి దినపత్రిక మార్చ్ 24 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు స్థానిక అంబేద్కర్ చౌక్ లో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది జిల్లా అధ్యక్షులు దుమాల రమనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య గారి ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను నిర్వహించారు..జిల్లా అధ్యక్షులు దుమాల రమనాథ్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 20 న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 26,674 కోట్లు కెటాయించింది. 1964లో కొఠారి కమిషన్ రాష్ట్ర బడ్జెట్ లో 30శాతం నిధులు కెటాయించాలని, నిన్నటి తెలంగాణ విద్యాకమిషన్ కూడా 18శాతం నిధులు కెటాయించాలని సిఫార్సులు చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా విద్యకు 15 శాతం నిధులు కెటాయిస్తామని తెలిపారు. దానికి భిన్నంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం 8.22 శాతం కెటాయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు వేగంగా పడిపోతున్నది, విద్యాప్రమాణాలు క్షీణిస్తున్నావని అనేక నివేదికలు గగ్గోలు పెడుతున్నవి. పాఠశాలల భౌతిక పరిస్థితులు బాగాలేక తల్లితండ్రులు ప్రైవేటుకు పరుగెడుతున్నారు. ఇట్లాంటి పరిస్థితుల్లో అరకొర నిధులతో నాణ్యమైన పూర్వ ప్రాథమిక, ప్రాథమిక, సెకండరీ విద్యను విద్యార్థులకు అందించలేమనేది వాస్తవం.2024 మార్చి నుండి ఉద్యోగవిరమణ పొందిన ఉపాధ్యాయులకు పెన్షనరీ ప్రయోజనాల విడుదలకు సంబంధించిన నిధులు ఈ బడ్జెట్ లో కెటాయించకపోవడం, టీచర్ల వివిధ రకాల ఆర్థిక బిల్లుల విడుదల కోసం ఎదురుచూస్తున్న టీచర్లకు నిరాశనే మిగలడం, విద్యారంగంలో శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు టీచర్ల వ్యవస్థ రద్దుకోసం రాష్ట్ర అసెంబ్లీ పరిష్కారం చూపకపోవడంతో, రెండు సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ నూతన పీఆర్సీ ఫిట్మెంట్ ను ప్రకటించకపోవడంతో ఉపాధ్యాయ సమాజం తీవ్ర మానసిక, ఆర్థిక ఆందోళనలకు లోనవుతున్నారు.అనివార్యమైన పరిస్థితుల్లో ప్రభుత్వ బడుల విల్లో పీఠం ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి



సమానమైన విద్యకోసం 20 శాతం బడ్జెట్ ను విద్యారంగానికి కెటాయించుటకై, టీచర్ల సమస్యల పరిష్కారానికి ఈరోజు స్థానిక అంబేద్కర్ చౌక్ లో నిరసన ప్రదర్శన నిర్వహించి ఈ క్రింది డిమాండ్ల పరిష్కారానికి చొరవచూపగలరని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది..

**డిమాండ్లు :**

1. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో కనీసం 20 శాతం బడ్జెట్ కేటాయించాలి.
2 పీఆర్సీ ఫిట్మెంట్ ను వెంటనే ప్రకటించాలి, బడ్జెట్లో నిధులు కెటాయించాలి.
3. రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలను ఏక మొత్తంలో విడుదల చేయాలి.
4. సీపీఎస్ ను రద్దు చేయాలి, 2003 డీఎస్సీ టీచర్లకు వెంటనే పాతపెన్షన్ వర్తింపజేయాలి.
5. టీచర్ల పెండింగు బిల్లులు, డీఏ లు విడుదల చేయాలి
6. విద్యారంగంలో కాంట్రాక్టు టీచర్ల వ్యవస్థ విధానాన్ని రద్దు చేయాలి. మినిమం టైంస్కేళ్లు ఇవ్వాలి. రెగ్యులర్ పద్ధతిలో నియామకాలు చేపట్టాలి.
7. కె.జి.బి.వి. మోడల్ స్కూల్, గిరిజన ఆశ్రమ, రెసిడెన్షియల్ స్కూల్ టీచర్లకు కూడా నగదు రహిత వైద్యసదుపాయాన్ని కల్పించాలి.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కృష్ణ చైతన్య దేవేందర్ , శ్రీధర్ , వాసుదేవరావు, తిరుపతి రామచంద్రం, బస రాజేందర్ కృష్ణ వేణు బండి ఉపేందర్ మధుసూదన్, రజినీ రాణి, ఎల్లారెడ్డి, రిటైడు ఉపాధ్యాయులు పురుషోత్తం వెంకన్న, బొజ్జ కృష్ణ శ్రీనివాస్ వీర్నపల్లి బాధ్యులు శ్రీనివాస్ సుల్తాన్ శ్రీనివాస్, సంతోష్ శ్రీరామదాసు శ్రీనివాస్ కదిరి శ్రీనివాస్ సతీష్, ఎల్లారెడ్డి, బూర భాస్కర్ శ్రీపతి భూమేష్ సిద్ధంశెట్టి శ్రీనివాస్ , రవీందర్ లక్ష్మీనారాయణ చకినాల భాస్కర్ పరమేశ్వర్ దేవయ్య చంద్రం సార్ మొదలవారు పాల్గొన్నారు

# శ్రీ సాదినేని మునిశీధర్ గారి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం యువతకు సేవా సందేశం

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 24.



3వ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ శ్రీమతి శ్రీ సాదినేని లావణ్య మునిందర్ జన్మదిన సందర్భంగా ఈ రోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 6 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి ఊట్కూరి రాధ కృష్ణారెడ్డి ప్రేరణతో ఈ రక్తదానం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ, ఒకేసారి 6 మంది రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పేరం రాజేష్, జోనుకూటి రమేష్, సబ్బు వేణుగోపాల్, సుందరగిరి ఆంజనేయులు,సుందరగిరి శ్రీనివాస్, నేరళ్ల రాజేష్, మంచాల వెంకటేష్ లను అభినందించారు. అలాగే రెడ్ క్రాస్ సొసైటీ సంవత్సరంలో 365 రోజులు రక్తం అందుబాటులో ఉంచుతుందని, అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.ఎల్.ఎన్. రెడ్డి మరియు రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అబ్బే ఇరాన్‌పై దాడి నా నిర్ణయం కాదు ట్రంప్

మేకార్తి దినపత్రిక, మార్చు 24 హైదరాబాద్.



ఇరాన్-అమెరికా యుద్ధానికి తాత్కాలిక బ్రేక్ లభించిన విషయం తెలిసిందే. అకారణంగా ఇరాన్ పై ఫిబ్రవరి 28న దాడి చేసి ఆ దేశ సుప్రీం లీడర్‌తో అనేక మందిని ట్రంప్ బలితీసుకున్నాడు. భారీ మొత్తంలో విధ్వంసం సృష్టించి చమురు సంక్షోభానికి తెరలేపాడు. ట్రంప్ చర్యలపై, నిర్ణయాలపై ప్రపంచ దేశాలు తీవ్ర అగ్రహంతో ఉన్నాయి. ఈక్రమంలోనే ట్రంప్ పశ్చిమాసియా యుద్ధానికి తాను కారణం కాదంటూ విచిత్ర వ్యాఖ్యలు చేశారు.తన స్వంత డిఫెన్స్ సెక్రటరీ పీట్ హెగ్సెత్ ను ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధానికి బాధ్యుడిగా చూపించారు. టెన్నెస్సీలోని మెంఫిస్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.హెగ్సెత్ మాత్రం ఈ సమావేశంలో ఏమీ స్పందించలేదు. ఇరాన్ యుద్ధం కారణంగా మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరిగాయి. స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ ద్వారా చమురు సరఫరా భావితమవుతోంది. గ్లోబల్ మార్కెట్లు, ఆయిల్ ధరలు కూడా హెచ్చుతగ్గులు చూపిస్తున్నాయి

# తంగళ్లపల్లి మండలం, బద్దెనపల్లి గ్రామం

**- ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని తంగళ్లపల్లి**



మేకార్తి దినపత్రిక, మార్చ్ 24 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

మండలంలోని బద్దెనపల్లి గ్రామంలో ఉన్న రైతు వేదికలో భూగర్భ జలాల సంరక్షణ, పెంపుదల మరియు సమర్థ నిర్వహణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా బస్టాండ్ నుండి రైతు వేదిక వరకు ర్యాలీ నిర్వహించబడింది. అనంతరం భూగర్భ జల అధికారి ఆధ్వర్యంలో నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల ప్రాధాన్యత, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరణాత్మకంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భూగర్భ జల అధికారి శ్రీ జి. నాగరాజు, అసిస్టెంట్ హైడ్రోజియోలాజిస్ట్ శ్రీ ఇ. రవీందర్, అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ శ్రీ ఎం. ప్రవీణ్ కుమార్ గారితో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ఏర్పాటుచేయబడింది.

# కరీంనగర్ ఆదర్శ నగర్ లో ఘనంగా ఈద్ మిలాప్

మేకార్తి దినపత్రిక, మార్చి24

ఈద్ పర్వదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పట్టణం ఆదర్శనగర్ లో బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు మొహమ్మద్ బషీరుద్దీన్ , మొహమ్మద్ అజారుద్దీన్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తూ, సామరస్యానికి ఈద్ మిలాప్ ఈ ప్రోగ్రాం ద్వారా సందేశాన్ని అందించింది.హిందూ ,ముస్లిం సమాజాలకు చెందిన అనేక మంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సోదరభావం సామరస్యాన్ని ప్రతిబింబించారు.ఈ కార్యక్రమానికి నగరంలోని ప్రముఖులు , కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రముఖ సామాజిక సేవకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ,ముస్లిం సమాజాలకు చెందిన అనేక మంది ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సోదరభావం మరియు సామరస్యాన్ని ప్రతిబింబించారు.ఈ సమావేశంలో శాంతి, ఐక్యత మరియు పరస్పర గౌరవం వంటి విలువలను ప్రతిపాదించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు హాజరైన అతిథులందరికీ హృదయపూర్వక స్వాగతం పలికారు. నగర ప్రముఖులు, కార్పొరేటర్లను శాలువాలతో




సన్మానించారు.ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మహమ్మద్ బషిరోద్దీన్ , మహమ్మద్ అజారుద్దీన్ లు కృతజ్ఞతలు తెలిపారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com